# నిమ్మకాయ వర్తకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : మేయర్ నూర్జహాన్

ప్రభాతవార్త–ఏలూరు : నిమ్మకాయ వర్తకుల సమస్యల పరిష్కరించేందుకు ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని నగర మేయర్ షేక్ నూర్జహాన్ చెప్పారు. ది ఏలూరు నిమ్మకాయల వర్తక సంఘం సభ్యుల ఆత్మీయ సమావేశం ఆదివారం దెందులూరు మండలం సోమవరపాడు గ్రామం సమీపంలో ఉన్న వర్తక సంఘం నిమ్మ తోటలో జరిగింది. ఈ సమావేశానికి మేయర్ షేక్ నూర్జహాన్, ఏలూరు నగర పాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్. పెదబాబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఉప్పలపాటి చక్రపాణి, కార్యదర్శి మచ్చ సాయికృష్ణలు మేయర్ దంపతులకు స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. సంఘ సభ్యులైన ఎస్ఎంఆర్ పెదబాబు సంఘానికి అన్ని విధాలుగా తోడుంటూ ఎన్నో సంవత్సరాలు నుండి పరిష్కారం కాకుండా ఉన్న సమస్యలను పరిష్కరించారన్నారు. ఎస్ఎంఆర్ పెదబాబు లాంటి గొప్ప మనసున్న వ్యక్తి తమ సంఘ సభ్యులు అయినందుకు అందరికీ



ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు అందరూ హాజరయ్యారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# అనుమానస్పద స్థితిలో మహిళ మృతి

గోపాలపురం ఎప్రిల్ 16, (ప్రభాతవార్త) : మనస్థాపం చెందిన ఓ మహిళా క్షణికావేశంలో తన ఇంట్లోనే ఫ్యాన్ కు ఉరివేసుకుని మరణించిన సంఘటన మండలంలోని చిట్యాల గ్రామంలో జరిగింది. దీనికి సంబంధించి ఎస్సై కే.రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మెరిపే భాగ్య కుమారి(29) ఇటీవల కొంత కాలంగా తీవ్రమైన వెన్నునొప్పితో బాధ పడుతున్నట్లు చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల వలన భర్త గణేష్.. ఆమెను డబ్బులు లేని కారణంగా ఆసుపత్రిలో కూడా చూపించ లేకపోయాడన్నారు. దింతో ఆమె వెన్నునొప్పి భరించలేక మనస్థాపం చెంది తన ఇంట్లోనే ఫ్యానుకు ఉ రిపోసుకుందని చెప్పారు. కోనఊపిరితో ఉందనే ఆశతో హుటాహుటినా గోపాలపురం సిహెచ్సీకీ తరలించగా అప్పటికే ఆమె చనిపోయినట్లుగా వైద్యులు నిర్ధారించారని



ఎస్సై తెలిపారు. దీనిపై ఆమె తల్లి గోనే మరియదాస్ ఫిర్యాదు చేసిందని, అనుమానస్పద కేసుగా నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

# పద్మావతి వెంకటేశ్వరస్వామికి శత కళాశాభిషేకం

భీమవరం ఏప్రిల్ 16 ప్రభాతవార్త : హౌసింగ్ బోర్డు కాలనీ లోని శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి మందిరం 12 వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ రోజు ఉ దయం గం,9.00 లకు అష్టోత్తర శత కళాశాభిషేకం బుద్ధరాజు వెంకటరామకృష్ణ, వెంకటపద్మావతి దంపతులు సౌజన్యం తో జరిపించారు.రాత్రి గం:7లకు తాటికొండ కొటేశ్వరరావుగుప్త, సీత మహాలక్ష్మి దంపతుల ఉభయ దాతలుగా స్వామి వారు గరుడవాహన సేవ లో కాలనీ తిరువీధుల్లో ఊరేగారు. అధ్యక్ష,కార్యదర్శులు కంతేటి వెంకటరాజు,కుక్కల బాలవెంకతరత్నం,సభ్యులు సరిపిడకల రామారావు, జానపాటి మధుసూదనరావు,కడలి వెంకటేశ్వరరావు,అల్లం రమేష్,మట్టా నళిని మోహన్,ఎస్



.సూర్యనారాయణ రాజు,జయకుమార్, ఫణి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# ఎన్ టి ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన తోట


భీమవరం ఏప్రిల్ 16 ప్రభాతవార్త : భీమవరం లూథరన్ హై స్కూల్ గ్రౌండ్ నందు, రెస్ట్ హౌస్ రోడ్డు యువత ఆధ్వర్యంలోఎన్ టి ఆర్ మెమోరియల్ టెన్నిస్ బాల్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ప్రారంభించారు. మాజీ శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు( అంజిబాబు) మొదటి బ్యాటింగ్ చేయగా, రాష్ట్ర టిడిపి కోశాధికారి మెంటే పార్థసారథి బౌలింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగినటువంటి మహానటుడు, క్రమశిక్షణకు మారుపేరు ఎన్ టి ఆర్ అని ఆయన పేరిట గత 20 సంవత్సరాలుగా వేసవిలో రెస్ట్ హౌస్ రోడ్ ఎన్టీఆర్ యువత క్రీడా స్ఫూర్తితో పెద్ద ఎత్తున వారం రోజులు పాటుఎన్ టి ఆర్ మెమోరియల్ టెన్నిస్ బాల్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటుచేసి విజేతలకు లక్షల రూపాయల్లో నగదు బహుమతులు అందించడం, యువతకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమం అని కార్యక్రమానికి సహకరిస్తున్నటువంటి దాతలకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వేదికపై సూర్యమిత్రఎగ్జిమ్స్ అధినేత యిర్రింకి సూర్యారావు, రాష్ట్ర టిడిపి



కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, టౌన్ హాల్ కార్యదర్శి గ్రంధి సురేష్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గనిరెడ్డి త్రినాథ్ లు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడతాయని, మంచి కార్యక్రమం చేపట్టిన యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మైలాబత్తుల ఐజక్ బాబు , విజ్జురోతి రాఘవులు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఇందుకూరి సుబ్రమణ్యం రాజు, కోపెల్ల సర్పంచ్ బూడి పరాలు, మద్దుల రాము, ముచ్చకర్ల శివ, కౌరు పృథ్వీశంకర్, మెంటే వంశీ, చెల్లబోయిన గోవిందు,అంగర వెంకట్ , సంఘ సేవకులు అల్లు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన చిన్న వెంకన్న క్షేత్రం

ద్వారకాతిరుమల ప్రభాతవార్త: పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు కావడంతో ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. కేశఖండన శాలు, తూర్పు జంట గోపురాల ప్రాంతము, అనివేటి మండపము, ప్రసాదాల కౌంటర్లు, టికెట్ కౌంటర్లు, భక్తులతో నిండిపోయాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో క్యూ కాంప్లెక్స్ లో వేచి ఉండి బంగారు వాకిటిన స్వామివారి దర్శన భాగ్యాన్ని పొందారు. ఆలయ అధికారులు భక్తులకు ఏ అసౌకర్యం కలవకుండా క్యూకాంప్లెక్స్లలో మంచినీటి సదుపాయము మెట్ల మార్గంలో కార్పెంటర్లు ఏర్పాటు చేశారు.



# మా నమ్మకం నువ్వే జగనన్న పర్యటనలో ఎమ్మెల్యే తలారి

ద్వారకా తిరుమల ప్రభాతవార్త: మండలంలోని దొరసానిపాడు గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ఆదివారం ఉ దయం నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పాల్గొని ఎండని సైతం లెక్కచేయకుండా ప్రతి ఇంటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలపరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండలం వైఎస్ఆర్సిపి పార్టీ యువ నాయకులు బొండాడ వెంకన్న బాబు,జడ్పీటీసీ చిగురు పల్లి సామ్యూల్,మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, స్థానిక గ్రామ సర్పంచ్ లక్కాబత్తుల సిద్ధిరాజు, స్థానిక ఎంపీటీసీ అల్లాడ హరే రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, సచివాలయ



సిబ్బంది,వాలంటీర్లు, గృహసారథులు,పోలీసు సిబ్బంది ద్వాక్రా సంఘాల మహిళలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవో వేదముగా శ్రీ సంతాన వేణుగోపాల స్వామి రథోత్సవం



ద్వారక తిరుమల, ప్రభాతవార్త: చిన్న వెంకన్న ఆలయానికి ఉపాలయమైన శ్రీ సంతాన వేణుగోపాల జగన్నాథ స్వామి వారి ఆలయంలో ఈనెల 12 నుంచి మొదలైన కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆదివారం సాయంత్రం స్వామివారి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఏర్పాటు చేసిన స్వామివారి రథాన్ని విశేష పుష్ప మాలికలతో అలంకరణలు చేసి ఉత్సవమూర్తులను వేదికపై ఉంచి అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం కోలాట నృత్యాలతో తిమ్మాపురం గ్రామ పురవీధులలో స్వామివారి రథోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# దట్ ఈజ్ లతా కుమారి

## - ప్రజలతో మమేకమై, ఏజెన్సీలో ముమ్మర పర్యటన
## - నేర సంస్కృతికి అడ్డుకట్ట వేయడంలో సక్సెస్
## - పోలవరం సబ్ డివిజన్ డీఎస్పీ గా ప్రత్యేక ముద్ర.

పోలవరం ప్రభాత వార్త 16 : పోలీస్ ఉద్యోగం అంటే సవాళ్లతో కూడుకున్న వ్యవహారం. ఎప్పుడు ఎక్కడ ఎలా పరుగులు పెట్టాలో అర్థం కాని పరిస్థితి. అందులోనూ ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే ఆ టెన్షన్ వంద రెట్లు ఎక్కువ ఉంటుంది. అలాంటి వాటిని అలవోకగా దాటాలంటే కాస్త ధైర్యం, తెగింపు, ప్రజల మద్దతు సిబ్బంది సహకారం ఉండాలి. ఇవన్నీ ఆమె సొంతం.. దీనికి తోడు ఉన్నతాధికారుల అండ దండలు పుష్కలంగా ఉన్నాయి. అందుకే గత రెండేళ్లుగా ఏజెన్సీ ప్రాంతం ఎక్కువగా ఉండే పోలవరం సబ్ డివిజన్ లో డీఎస్పీగా లతా కుమారి తిరుగులేని విధంగా విధులు నిర్వర్తిస్తున్నారు. పోలవరం.. ఆ పేరు ఇవ్వాళ జాతీయ స్థాయిలో వినిపించే ప్రాంతం.. ఏలూరు జిల్లా. ఏజెన్సీ ప్రాంతం ఎక్కువగా ఉంటుంది. అక్కడ పనిచేయాలి అంటే ఒక ఛాలెంజ్ అని చెప్పాలి. అలాంటి పోలవరం సబ్ డివిజన్ కు డీఎస్పీ గా లతా కుమారి అని మహిళా అధికారిణిని ప్రభుత్వం గత రెండేళ్ల క్రితం నియమించింది. అత్యధికంగా నాటు సారా, గంజాయి వంటి చట్ట వ్యతిరేక పనులు అక్కడ ఎక్కువగా ఉంటాయి. వాటిపై ఆమె విధుల్లో చేరిన నాటి నుంచి దృష్టి పెట్టారు. ఇప్పుడు అత్యధిక శాతం నాటు సారా, గంజాయి సాగుకి అడ్డుకట్ట పడింది అని చెప్పాలి.

**డీఎస్పీ లతాకుమారి పనితీరు:**

పోలవరం సబ్ డివిజన్ డీ ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎక్కువగా ఏజెన్సీలో పర్యటించారు. అక్కడి ప్రజల జీవన విధానం,



వారి స్థితిగతులను అధ్యయనం చేశారు. వాళ్ళతో మమేకమై.. అక్కడ జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టారు. పోలవరం ప్రాజెక్టు సందర్శన కోసం అటు పాలకులు, ఇటు ప్రతిపక్షాలు తరచుగా వస్తుంటారు. ఎలాంటి గొడవలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటూ అందరి ప్రశంసలు అందుకున్నారు. తరచుగా పోలీసు స్టేషన్లను సందర్శించడం.. పెండింగ్ కేసులపై సిబ్బందికి సూచనలు, ఆదేశాలు ఇస్తూ కేసుల దర్యాప్తు లో తనదైన ముద్ర వేశారు. వేస్తున్నారు కూడా.. సబ్ డివిజన్ పరిధిలో నేరాల సంఖ్య తక్కువగానే ఉంది. గృహిణిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూ.. మరో వైపు విధుల నిర్వహణలో ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు. తమకు అన్యాయం జరిగిందని బాధితులు ఆమె వద్దకు వెళ్తే.. చాలు... న్యాయం జరగాల్సిందే.. రాజకీయ ఒత్తిళ్లను సైతం సున్నితంగా తిరస్కరిస్తూ బాధితులకు న్యాయం చేస్తారు. పోలీస్ డ్యూటీ అంటే కత్తి మీద సామే.. అదీగాక ఏజెన్సీ ప్రాంతంలో చాలా క్లిష్టంగా విది నిర్వహణ ఉంటుంది. ఎలాంటి సమస్య అయినా సరే డీఎస్పీ లతా కుమారి దృష్టి సారిస్తే చాలు.. సమస్యకు పరిష్కారం దొరకాల్సిందే.. అంతటి పట్టుదల ఆమె సొంతం.. గతంలో ఎలా ఉండేది అనేది పక్కన పెడితే.. ప్రస్తుతం పోలవరం సబ్ డివిజన్ లో ఏ పోలీస్ స్టేషన్ కు వెళ్ళినా.. సిబ్బంది వ్యవహార శైలి గమనిస్తే.. అక్కడ డీఎస్పీ మార్క్ కన్పిస్తుంది. సిబ్బంది కూడా మా మేడం చెప్తే సరే.. మాకు ఎదురయ్యే సవాళ్లకు కూడా ఆమె పరిష్కారం చూపుతారు అంటూ కొనియాడుతున్నారు. అది లతా కుమారి ప్రత్యేకత. తమ శాఖ పరిధిలో తప్పు జరిగితే ఉపేక్షించరు కూడా.. ఎందుకంటే. ఇంట గెలిచి రచ్చ గెలవాలి అనే సామెత మాదిరిగా.. తమ పరిధిలో ఉన్న పోలీసుల్లో మార్పు, భాధ్యత పెంచి తర్వాత సమాజంలో జరిగే నేరాలను అరికట్టేందుకు కృషి చేయాలి అన్నట్లుగా లతా కుమారి పని చేస్తారు.

# పేదలకు మంచి జరిగితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా : బడేటి విమర్శ

## -టిడ్కో గృహాల వద్ద ఒక్కరోజు నిరసన దీక్ష చేపట్టిన టిడిపి

ప్రభాతవార్తంఏలూరు : పేదలకు మంచి జరిగితే శాశ్వతంగా తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బడేటి చంటి ప్రభుత్వ తీరుపై విమర్శించారు. నేను విన్నాను...నేను ఉన్నాను అంటూ గద్దె నెక్కిన జగన్మోహన్ రెడ్డి పేదల జీవితాలతో ఆటలాడుతూ వారికి శాపంగా మారారని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం కళ్లు తెరిచి టిడ్కో ఇళ్లను పేదలకు అందజేస్తే వారికి మంచి జరిగిందన్న తృప్తితో తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించారు. ఏలూరు పొనంగి రోడ్ లో నిర్మించిన 6500 టిడ్కో ఇళ్లను పేదలకు పంపిణీ చేయకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపిస్తూ దీనికి నిరసనగా ఆదివారం టిడ్కో ఇళ్ల సముదాయం వద్ద బడేటి చంటి 12 గంటలు నిరసన దీక్ష నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులతో కలిసి ఆయన దీక్ష చేశారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లను నిర్మించడం జరిగిందని అయితే చంద్రబాబుకు ఎక్కడ పేరు వస్తుందన్న దుర్బుద్ధితో జగన్మోహన్ రెడ్డి, వైసీపీ ప్రజాప్రతినిధులు ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకుండా ,, నాలుగు లక్షల 50 వేల రూపాయలతో జగనన్న ఇళ్ల కాలనీల్లో మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాలు ఆందోళన చేస్తున్న సమయంలో ఏదో చేస్తున్నామన్న భ్రమ కల్పించేందుకు పనులు చేస్తున్నట్లు నటించి తర్వాత మిన్నకుండి పోతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ఇళ్ల నిర్మాణ సమయంలో స్థానిక ప్రజాప్రతినిధులుగా ఉన్న పదిమంది సభ్యులు ప్రస్తుతం కూడా స్థానిక ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నప్పటికీ ఏలూరు ఎమ్మెల్యేకి చెప్పి పేదలకు టిడ్కో ఇళ్లు కేటాయించేలా కనీస ప్రయత్నం కూడా చేయలేదని ఆయన విమర్శించారు. కనీసం కార్పొరేషన్ సమావేశంలో కూడా తీర్మానం చేయలేని దుస్థితిలో స్థానిక ప్రజాప్రతినిధులు ఉండటం సిగ్గుచేటని బడేటి చంటి ఆరోపించారు. టిడ్కో ఇళ్లకు బదులు జగనన్న కాలనీలో ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి నాసిరకం ఇళ్లు నిర్మించి పేదలను మోసం చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలకు సేవ చేయాలన్న దృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చిన తాను పేదలకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి తట్టుకోలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ పాలన గడువు ముగిస్తున్నందున ఈలోగా పేదలకు టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి వారికి ఇస్తే తాను పేదలకు న్యాయం జరిగిందన్న ఆత్మసంతృప్తితో ప్రత్యక్ష రాజకీయాల నుంచి వైదొలగుతానని బడేటి చంటి ప్రభుత్వానికి సవాల్ చేశారు. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి, వైసిపి ప్రజాప్రతినిధులు ఆత్మ విమర్శ చేసుకుని పేదలకు మేలు చేయాలని ఆయన కోరారు. సాయంత్రం బడేటి చంటి నిరసన దీక్ష విరమించే సమయానికి ఏలూరు మాజీ ఎంపీ మాగంటి బాబు, ఏలూరు పార్లమెంట్ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొని నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపు చేయించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, డివిజన్ ఇంచార్జ్ లు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉభయ కమ్యూనిస్టుల రాజకీయ ప్రచార సభ

తణుకు– ప్రభాత వార్త: దేశ స్వాతంత్ర్యాన్ని విచ్చిన్నం చేస్తున్న మోడీకి పాలించే అర్హత లేదని సిపియం –సిపిఐ పార్టీలు విమర్శించాయి. స్థానిక ఉండ్రాజవరం జంక్షన్, గణేష్ చౌక్,శివాలయం, సంత మార్కెట్ లలో రాజకీయ ప్రచార ఉ ద్యమ భేరి జరిగింది. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలలో సిపియం పట్టణ కార్యదర్శి పీవీ. ప్రతాప్, సిపిఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు లు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం లో కనీస పాత్ర లేని వారు దేశాన్ని పాలించడం సిగ్గు చేటన్నారు. ప్రజలు కష్టాలు గురించి పట్టించు కోకుండా, కేవలం మతం పేరుతో ప్రజలను చిల్చి అధికారం లోకి బీజేపీ వచ్చిందన్నారు. ప్రభుత్వరంగాన్ని ప్రజలు పన్నులు ద్వారా స్థాపించారాని అవి అమ్మే హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐనాయకులు గుబ్బల వెంకటేశ్వరరావు, బి. కిషోర్, బి. మురళి, యన్. అప్పారావు, సిపియంనాయకులు గార రంగారావు, కామన మునిస్వామి, త్రిమూర్తులు, రమణ, సాంబశివరావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.




# నరసాపురం పట్టణం 21 వ వార్డులో ఇదేమీ ఖర్మ

నర్సాపురం.ప్రభాతవార్త. : ఎన్టీఆర్ కాలనీ 35 37 బూత్ లలో ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నరసాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోత్తూరి రామరాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వెళ్లారు. ఈ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని సరైన మురుగు పోక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో నర్సాపురం పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ 31 వ వార్డు కౌన్సిలర్ పాలూరి బాబ్జి కొల్లు పెద్దిరాజు ముస్కుడి రవి మల్లాడి మూర్తి గుడాల నాని రేపు పద్మారావు చల్లబోయిన వాసు బాబు శ్రీను జక్కం దుర్గా నాగేశ్వరరావు మావూరి ఆనంద్ గుడాల సునీత తిరుమణి హేమంత్ కోరాడ పాపారావు జాన రాంబాబు ఎల్ సూరిబాబు జక్కం కాశి దొంగ పద్మారావు షేక్ అలీషా తదితరులు పాల్గొన్నారు.



# క్వారీలతో నాకు సంబంధం లేదు - నూజివీడు ఎమ్మెల్యే ప్రతాప్

నూజివీడు ఏప్రిల్16ప్రభాతవార్త: క్వారీల్లో తమకు వాటా ఉ ందని వచ్చిన ఆరోపణ లలో వాస్తవం లేదని నూజివీడు ఎమ్మెల్యే మేకా. వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నూజివీడు లో ఉన్న క్వారీలు అన్ని టీడీపీ హయాంలో వచ్చినవే , టీడీపీ సర్పంచ్ లు అనుమతి ఇచ్చినవే దానిలో నాకు ఎలా వాటా ఉంటుంది. వాటితో నాకేం సంబంధం. మీరు ఇచ్చిన క్వారీలు నేను వచ్చాకా ప్రజాబలంతో వాటిని ముపిస్తే నాపై తప్పుడు కథనాలా....పేపర్ ఉందికదా అని నోటికొచ్చినట్టు ఏదీపడితే అది రాస్తే.... నూజివీడు ప్రజలు చూస్తూ ఊరుకోరు తగినబుద్ధి చెప్తారు... అని ఒక దినపత్రికను ఉద్దేశించి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జనసేన తోనే రాష్ట్రాభివృద్ధి



పోడూరు, ఏప్రిల్ 16, ప్రభాత వార్త : జనసేన పార్టీ అధికారం లోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బోణం చినబాబు అన్నారు. రావిపాడులో ఆదివారం మండల అధ్యక్షుడు పితాని వెంకటేష్ అధ్యక్షతన జనం చెంతకు 'జనసేన' కార్యక్రమం ప్రారంభించారు. నాయకులు, వెళ్లి పార్టీ అధికారంలోకి వస్తే కార్యకర్తలు ఇంటింటి ప్రజలకు చేసే సంక్షేమం వివరిస్తూ ప్రభుత్వం వైఫల్యాలను తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం పాలన రాష్ట్రాన్ని అభివృద్ధిమయం బదులుగా అప్పులమయం చేసిందన్నారు. కొవిడ్ కారణంగా ఆర్థికంగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి ధరలు విపరీతంగా పెంచి ఎన్నో రెట్లు ఆర్థికభారాన్ని మోపారన్నారు. రాష్ట్రంలో పాలన మారి అభివృద్ధి జరగాలంటే పవన్ నాయకత్వాన్ని బలపరచాలని సూచించారు. కార్యక్రమంలో పెనుమదం, వేడంగి ఎంపీటీసీ సభ్యులు మానేపల్లి శ్రీధర్, యర్రంశెట్టి నరసింహారావు, జిల్లా నాయకులు ఎ. రాధాకృష్ణ, యు. ప్రేమకుమార్, కె.నాగరాజు, బి.రమేష్, కె. వరబాబు, వీరమహిళలు జి. ప్రియాంక, ఎం. పద్మజ, కె.జ్వాల, ఎం. అశ్విని పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలతో మేలు



పోడూరు, (పాలకొల్లు )ఏప్రిల్ 16, ప్రభాత వార్త : దేశంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి అని రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి యడ్ల తాతాజి అన్నారు. పాలకొల్లు పట్టణం 15 వ వార్డు లో ఆదివారం వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అదేశాలు మేరకు జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించి డోర్ టు డోర్ ప్రచారంలో జగనన్న ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వివరించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారం వచ్చాక ప్రజలకు చేసిన మేలును తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి , వై.సీ.పీ నాయకులు యడ్ల ధనకొండలరావు,పెట్టా కిరణ్, పినిశెట్టి బుజ్జి,పెట్టా మూర్తి,దేవరపు నాయుడు, కృష్ణమోహన్,చెన్ను విజయ్,రేలంగి శ్రీను,పాలపర్తి కృపనాథ్, శ్రీను,సచివాలయ కన్వీనర్లు,వాలంటీర్లు ,గృహసారదులు తదితరులు పాల్గొన్నారు.

# కె.సావరంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి"



ఉండ్రాజవరం,ఏప్రియల్16,ప్రభాతవర్త: ఉండ్రాజవరం మండలం కె.సావరం గ్రామంలో ఆదివారం నిడదవోలు టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం జరిగింది. శేషారావు గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ధరల పెరుగుదల వలన ప్రజలు ఎలా నష్ట పోతున్నారనే విషయాలను వివరించారు.ప్రజలతో రచ్చబండ నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, క్లస్టర్ ఇన్ ఛార్జ్ శ్రీ ముళ్లపూడి పాండు రంగ, మరియు మండల, గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు అభినందనీయం : పెదబాబు



ప్రభాతవార్త–ఏలూరు : వేసవికాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాహనాల డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆదివారం కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు ప్రారంభించారు. వేసవికాలం కావడం ఎండలు పెరుగుతుండడంతో నగరంలో నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే ప్రధాన కూడలి అయినా స్థానిక జిల్లా కోర్టు సెంటర్లో ఉన్న డ్రైవర్ల అసోసియేషన్ బిల్డింగ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీరుస్తూ సేవ చేస్తున్న డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులను పెదబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంసాని శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు డి.ఎస్ కొండయ్య, సాల్మన్ రాజు, వైజిఎల్.నారాయణ, ఆవుల రామారావు, దత్తి వేణు తదితరులు ఉన్నారు.

# రబీ ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి



భీమవరం ఏప్రిల్ 16 ప్రభాతవార్త : రబీ ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈరోజు జిల్లా కార్యదర్శి ఆకుల హరే రామ్ ఒక ప్రకటన విడుదల చేశారు. కోతలు ప్రారంభమై 15 రోజులు కావస్తున్న ఇ ప్పటికీ ఆర్.బి.కె కేంద్రాల వద్ద ఒక గోనెసంచె లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఇప్పటికి సరైన సమాచారం ఇవ్వకపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారని అన్నారు. మండలంలో ఏ మిల్లులకు ఎంత ధాన్యం తోలాలి అనే విషయం ఇంకా స్పష్టత లేకపోవడం చాలా విడ్డూరంగా ఉందని విమర్శించారు. రైతులు ధాన్యాన్ని రోడ్ల ప్రక్కన పుంత రోడ్లలోనూ నిల్వచేసి కాపలాలు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దిగుబడి 50 నుండి 60 బస్తాలు వస్తుందని దీనికోసం 115 సంచులు అవసరం అవుతాయని కానీ ప్రభుత్వం 75 సంచులు మాత్రమే కేటాయించడం రైతుని అధోగతి పాలు చేయడమే అని అన్నారు. ఒక ప్రక్కన ప్రతి గింజా కొనుగోలు చేస్తామని ప్రకటనలు చేస్తూ రైతులు మోసం చేస్తుందని ఎద్దేవా చేశారు. వెంటనే జిల్లాలో ఉన్న అధికారులు కొనుగోలు ప్రారంభించి రైతులకు అవసరమైన సంచులు రవాణా హమాలి వంటి అన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంచులు కొరత లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ, ప్రజల ఆస్తులను తెగ నమ్మడం దేశభక్తి కాదు




భీమవరం ఏప్రిల్ 16 ప్రభాతవార్త : దేశభక్తి అంటే ప్రభుత్వ ఆస్తులను అమ్మడం, ప్రజల మీద భారాలు వేయడం కాదని సిపిఎం జిల్లా నాయకులు ఎం వైకుంఠ రావు, ఎం ఆంజనేయులు సిపిఐ నాయకులు చెల్లబోయిన రంగా అన్నారు. ఆదివారం వైయస్సార్ కాలనీలో మూడోరోజు వామపక్షాల ప్రచార బేరి కొనసాగింది. ఈ సందర్భంగా జరిగిన సభలలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను గాలికి వదిలి దేశభక్తిని గురించి వల్లించడం అంటే ప్రజలను పక్కదారి పట్టించడమేనని అన్నారు. పూర్తి మెజారిటీ ఉన్నది ఇన్ని సీట్లు ఉన్నాయి ఇన్ని ఓట్లు ఉన్నాయి ఇన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నాం అని లెక్కలు చెప్పే బిజెపి నాయకులు రైతాంగానికి గిట్టుబాటు ధరకు చట్టం ఎందుకు చేయలేకపోయారో చెప్పాలని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎందుకు చేయలేకపోయా రో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. నరేంద్ర మోడీ పాలనను దేశంలో అనేక రాష్ట్రాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకిస్తుంటే మన రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు ఎందుకు వ్యతిరేకించడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వంత పాడుతూ దేశ ప్రజలను మోసగిస్తున్న రాష్ట్ర పాలకుల వైఖరి సిగ్గు చేటని అన్నారు. వాస్తవాలను ప్రజలకు చెప్పడానికి ఎర్ర జెండా పార్టీలు ఎప్పుడు వెనకాడ వని అన్నారు. ప్రభుత్వాలు పాలకులు మోసపూరిత విధానాలను ప్రజలకు చెప్పడంలో ముందంజలో ఉంటామని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపితే తప్ప ఈ దేశానికి ప్రజలకు విముక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో డేగల నాగు, డి త్రిమూర్తులు, చల్లబోయిన వెంకటేశ్వరరావు, నాగరాజు, నాగేశ్వరరావు, కేత శ్రీను, గాలి ప్రభావతి, భద్రమ్మ, మంగ, అరుణ, కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

# బెల్లం ఊట ధ్వంసం



టీ నర్సాపురం ఏప్రిల్ 16 ప్రభాతవార్త : మండలం లోని ఏపిగుంట గ్రామము లో నాటు సార కాస్తున్న వారిపై టి.నర్సాపురం పోలీసులు ఆదివారం దాడులు చేశారు. వివరాలు ప్రకారం ఏపిగుంట గ్రామ సమీపంలోని పెద్దచెరువు గట్టు వద్ద గుట్టు చప్పుడు కాకుండా తయారుచేస్తున్న నాటు సారాయి తయారీ కేంద్రము పై దాడులు నిర్వహించామని ఎస్ఐ కే సతీష్ కుమార్ తెలిపారు. సారాయి తయారీ కీ ఉపయోగించే బెల్లం ఊట సుమారు 150 లీటర్లు స్వాధీనం చేసుకుని ధ్వంసం చేసినట్లుగా తెలియ చేసారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## సిమెంటు రోడ్డుకు సర్పంచ్ మరమ్మతులు ప్రజల హర్షం



పెనుమంట్ర, ఏప్రిల్–16, ప్రభాతవార్త: మండలంలో మార్టేరు గ్రామంలో కాలువ గట్టు రోడ్ లో జడ్ బ్రిడ్జి వద్ద ఆంజనేయ స్వామి గుడి వెనుక ఉన్న సిమెంట్ రోడ్డు క్రిందికి కృంగిపోయింది. దీంతో అటువైపుగా వెళుతున్న గ్రామ ప్రజలకు ఇబ్బంది పడుతున్నారు. సమస్యను మార్టేరు గ్రామ సర్పంచ్ మట్టా కుమారి వెను వెంటనే స్పందించి పంచాయతీ సిబ్బంది తో అత్యవసరం గా బాగుచేయడం జరుగుచున్నది. దీనిపై ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేయుచున్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కావడి సత్యనారాయణ దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్నారు.

## నరసింహారాజును మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్.ఐ. కార్తీక్



ఉండి. ఏప్రిల్17. ప్రభాత వార్త : వైఎస్ఆర్సిపి ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ పి.వి.ఎల్. నరసింహారాజును ఉండి రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన రేవు కార్తీక్ పెదమెరం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు . ఈ సందర్భంగా పలు విషయాలు వారు చర్చించుకున్నారు .విధి నిర్వహణలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ,ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసం నిరంతరం పాటుపడాలని కార్తీక్ కు నరసింహ రాజు సూచించారు .కార్తీక్ మాట్లాడుతూప్రజలకు, రైతులకు మెరుగైన సేవలు అందించడం కోసం నిరంతరం పాటు పడతానని తెలిపారు .తన సేవల ద్వారా ప్రజల మనలను పొందుతానని పేర్కొన్నారు .విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం లేకుండా పనిచేస్తానని తెలిపారు .

## కాళ్ళకూరు అన్న సమారాధనలో ఎమ్మెల్యే మంతెన రామరాజు



కాళ్ళ, ఏప్రిల్16( ప్రభాతవార్త) : గ్రామ దేవతలు పోలేరమ్మ మద్ది రావమ్మ అమ్మవారు ప్రజలను కాపాడతారని ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. మండలంలోని కాళ్లకూరులో శ్రీ శ్రీ పోలేరమ్మ శ్రీ మద్దిరావమ్మ తల్లి జాతర మహోత్సవంలోభాగంగా ఆదివారం అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అన్న సమారాధన కార్యక్రమంలోఎమ్మెల్యే మంతెన రామరాజు పాల్గొన్నారు." ఈ సందర్భంగా శాసనసభ్యులు మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు) మాట్లాడుతూ రెండేళ్లకు ఒకసారి నిర్వహించే జాతర భక్తి శ్రద్ధలతో నిర్వహించి అన్న సమారాధన నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామస్తులంతా ఐక్యతతో ఈ ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందదాయకం అన్నారు. కార్యక్రమంలో జనసేన జుత్తుగనాగరాజు', ఎరుబండి రామాంజనేయులు మాజీ సర్పంచ్ అడ్డాల శివరామరాజు , డాక్టర్ నీలాద్రి రాజు, గాదిరాజు మురళి రాజు, గోకరాజు మురళి రాజు, దండు సురేష్ రాజు,అడ్డాల సురేష్ రాజు , జంపనసూర్యనారాయణ రాజు , కట్ట అశోక్ మరియు ప్రముఖులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## వైసిపి కన్వీనర్ పి వి ఎల్ ను కలసిన కాళ్ళ ఆర్ ఐ



కాళ్ల ఏప్రిల్16, (ప్రభాతవార్త) : రెవెన్యూ కాళ్ల మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్గా కే లక్ష్మీ కిరణ్ బాధ్యతలు స్వీకరించారు. భీమవరం రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసి పదోన్నతి పై రెవిన్ ఇన్స్పెక్టర్గా బదిలీపై వచ్చారు. ఉండి నియోజకవర్గం వైసిపి కన్వీనర్ పివిఆర్ నరసింహారాజును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## కాళ్ళకూరులో అమ్మవార్లను దర్శించుకున్న వైసిపి కన్వీనర్ పి వి ఎల్ నరసింహారాజు



కాళ్ల, ఏప్రిల్16, (ప్రభాత వార్త) : మండలంలోని కాళ్ళకూరు శ్రీ పోలేరమ్మ మద్దిరావమ్మ జాతర సందర్భంగా అన్నసమా రాధన నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి కన్వీనర్ పీవీఎల్ నరసింహారాజు అమ్మవారు దర్శించుకున్నారు. విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పివిఎల్ నరసింహారాజు మాట్లాడుతూ గ్రామస్తులంతా ఐక్యమత్యంతో ఘనంగా ఉత్సవాలు నిర్వహించడంతోపాటు అన్నసమారాధన నిర్వహించడం గర్వించదగిందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పి. వెంకట సోమరాజు (కోస్టల్ సోమరాజు), దండు వెంకట కృష్ణంరాజు, వేగేసిన విజయరామరాజు, అడ్డాల వెంకట నాగరాజు, వెగేసిన జయ రామ కృష్ణంరాజు, గోకరాజు మురళి రాజు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెరవలి జె.ఏ.సి అధ్వర్యంలో అంబేద్కర్ జగజీవన్ రావు జన్మదిన వేడుకలు





పెరవలి మండలం ప్రభాత వార్త : పెరవలి మండలం పెరవలి సెంటర్లో అదివారం పెరవలి ఎస్సీ జె ఏ సి అధ్వర్యంలో అంబేద్కర్ జగజీవన్ రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈకార్యక్రమంలో జె ఏ సి సభ్యులు మాట్లాడుతూ పెరవలి మండలం లో ఎస్సీ జె ఏ సి ఏర్పాటు చేసిన ముఖ్యకారణం మాల మాదగలను ఒకే తాటిపైకి తీసుకొని రావడానికి కారణం అని అన్నారు ఎస్సీ జె ఏ సి ఏర్పాటు లో ముఖ్యకారణం విద్య. వైద్యం కోసం పనిచేస్తుంది అని అన్నారు ఎస్సీలను ఓట్లుకోసం వాడుకొని వదులేస్తున్నారు అని అన్నారు ఎస్సీ జె ఏ సి ఏ పార్టీకి సంబంధం లేకుండా పనిచేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో జె ఏ సి సభ్యులు కె.భాస్కర్. జి. మణిబాబు. ఎస్సీ జె ఏ సి సభ్యులు పాల్గొన్నారు

# మానవత ఆద్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం ..




పెనుగొండ ఏప్రిల్ 16 ప్రభాతవార్త: పెనుగొండ మండల శాఖ మానవత ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9.00 గంటలకు ఉచిత దంత వైద్య శిబిరం మానవత అధ్యక్షులు యస్ వి కె పి & పి.వి.జూనియర్ కళాశాల ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ డా. బాలచందర్ సాదే ప్రారంభించారు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలను ప్రజలకు వివరించారు ప్రముఖ దంత వైద్యులు డా. మేడపాటి మురళీ జోగిరెడ్డి డా. మేడపాటి షాలిని నలభై ఎనిమిది రోగుల దంతములను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు డా. బాలచందర్ సాదే,కార్యదర్శి తానేటి భాస్కర్ కుమార్,కోశాధికారి బచ్చు నరసింహమూర్తి, రీజినల్ చైర్మన్ కర్రి నరేంద్ర రెడ్డి, మండల చైర్మన్ తేతల వి. కె. రంగారెడ్డి (దొరబాబు), అడ్వైజరీ బోర్డు మెంబర్ తానేటి దివాకర్,మాజీ అధ్యక్షులు తాడి రమేష్ ,మానవత సభ్యులు కొప్పిశెట్టి సూర్య నారాయణ ,జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్త సత్యనారాయణ మూర్తి, పెనుమంట్ర మండల మానవత గౌరవ అధ్యక్షులు పడాల జగన్నాథరెడ్డి ,మాజీ అధ్యక్షులు కడలి సుబ్రహ్మణ్యం, సభ్యులు గోపాలకృష్ణ యస్ వి కె పి & కె యస్ రాజు ఆర్ట్స్ & సైన్స్ కళాశాల విద్యార్థినులు పి నీరజ డి హిమబిందు ఆర్ రోజ కె కావ్య తదితరులు మానవత సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు..

## బాబురావు మాస్టారుకు రాష్ట్ర స్థాయి మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డు



ముసునూరు ఏప్రిల్ 16ఉపభాతవార్త: మహాత్మా జ్యోతిరావు పూలే ఎక్స్ లెన్స్ అవార్డు –2023 ను రాష్ట్ర స్థాయిలో ఏలూరు జిల్లా, ముసునూరు మండలం, సిల్క్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పుల బాబురావు కు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్ర కుమార్, తిరుపతి జిల్లా విద్యా శాఖాధికారి వి. శేఖర్ గారి చేతుల మీదుగా తిరుపతి జిల్లా, తిరుపతి లో పూలే టీచర్స్ ఫెడరేషన్ (పి.టీ.ఏ.) వారు అందించారు. మహాత్మా జ్యోతిరావు పూలే 196 వ జయంతి ని తిరుపతి జిల్లా, తిరుపతి లో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని 25 జిల్లాల నుండి ప్రతిభ గల ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. ఏలూరు జిల్లా నుండి బాబురావు మాష్టారు ఒక్కరినే ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. బాబురావు మాష్టారు పాఠశాలలో విద్యార్థులకు నూతన మెలకువలతో విద్యను బోధిస్తున్నందుకు , సామాజిక అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్నందుకు, ఈ అవార్డును అందిస్తున్నట్లు నిర్వాహకులు పూలే టీచర్స్ అసోసియేషన్ వారు తెలిపారు. ఏలూరు జిల్లా నుండి ముసునూరు మండలం, సిల్క్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పుల బాబురావు ఒక్కరే ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణమని ముసునూరు మండల విద్యాశాఖాధికారి వారు అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వారు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, శ్రేయాభిలాషులు బాబురావు మాష్టారు గారికి అభినందనలు తెలిపారు .

# స్నేహానికి ప్రతిరూపం నజీముద్దీన్



.అత్తిలి – ప్రభాత వార్త : చిరునవ్వుతోనే స్నేహితులను పలకరించే నజీముద్దీన్ మృతి మిత్రలోకానికి తీరనిలోటని పలువురు మిత్రులు నివాళులు అర్పించారు .అత్తిలి షాదీఖానాలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జిల్లా పరిషత్ కోఆప్టెడ్ సభ్యుడు మహమ్మద్ హబిబుద్దీన్ సోదరుడు నజీముద్దీన్ సంస్మరణ సభ నిర్వహించారు .బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు తాడిమేటి జయసూర్య క్రీడాకారునిగా , ఆంగ్ల భాషా బోధకునిగా ఎందరినో తీర్చిదిద్దిన నజీముద్దీన్ మంచి వ్యక్తిత్యము గలవానిగా స్లాఘించారు .గుంటూరు జిల్లా అదనపు ఎస్పీ అరిటాకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ అత్తిలి లో ఆంగ్లాన్ని బోధించటం ద్వారా విద్యావంతులను తయారుచేశారనీ కొనియాడారు .రిటైర్డ్ డిఎస్పీ పంజా భారతమాతాజి మాట్లాడుతూ స్నేహానికి విలువనిచ్చే మనిషిగా నజీముద్దీన్ గుర్తుండిపోతాడన్నారు .భీమవరం డిఎన్నార్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రప్రసాద్ , రాజమహేంద్రవరం సిఐ గాజులసత్యనారాయణ పోలిశెట్టి సూర్యచంద్రరావు బండి అంజన్న మసీదు ఇమామ్ , చిన్న గురువు తదితరులు మాట్లాడారు .తణుకు ఏ ఎస్ ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా,అత్తిలి మసీదు అధ్యక్షునిగా సేవలు అందించిన నజీముద్దీన్ కు పలువురు శ్రద్ధాంజలి ఘటించారు .హబిబుద్దీన్ , ఆలీ , నజీముద్దీన్ కుమార్తె కూడా పాల్గొన్నారు .

## ఆరవల్లి లో రక్షిత పధకం ట్యాంకుకు శంఖుస్థాపన

అత్తిలి – ప్రభాత వార్త : అత్తిలి మండలం ఆరవల్లి లో 60 వేల లీటర్ల సామద్యం గల రక్షిత నీటి సరఫరా పథకానికి పంచాయితీ సర్పంచ్ వెలగల సుస్మిత శంఖుస్థాపన చేసారు .గ్రామానికి జలజీవన్ మిషన్ పథకం క్రింద 86 లక్షలు మంజూరు అయినట్లు సర్పంచ్ తెలిపారు .ఈ నిధులతో గ్రామంలో పాడైపోయిన పైపుల స్థానంలో కొత్త పైపులు వేసినట్లు చెప్పారు .ఉప సర్పంచ్ వి .అమ్మిరెడ్డి , ఎంపిటిసి దొమ్మేటి రమ్య మండల కోఆప్టెడ్ సభ్యుడు షేక్ పీర్ భాషా తదితరులు పాల్గొన్నారు .

## ఇరు వర్గాలపై కేసులు నమోదు

కొయ్యలగూడెం, ఏప్రిల్–16, ప్రభాతవార్త: కొయ్యలగూడెం మండలం మంగపతి దేవి పేట గ్రామానికి చెందిన చిడిపి రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 1.తేలే రామకృష్ణ ,2.తేలే శ్రీను అలియా శ్రీనివాస్ రావు , 3.పేరు బోయిన వీరస్వామి, 4.సాయిల సతీష్ ,5.జువ్వ మనోహర్, 6. జువ్వ సురేష్, 7.ఏసూరి నాగ మహేష్ , 8.చిడిపి వెంకటేష్ అను 8 మంది పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు కొయ్యలగూడెం పోలీసులు తెలిపారు. అదే విధంగా అదే గ్రామానికి చెందిన జువ్వ సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 1.చిడిపి రాంబాబు ,2. కైకవరపు నరేంద్ర , 3 కైకవరపు సురేష్ , 4.కండెల్లి ఏసురత్నం అను 4గురు పై కొట్లాట కేసు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు ఇచ్చుకున్నందున సదరు రెండు ఫిర్యాదులపై రెండు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఆల్తి అచ్చన్న దంపతుల జ్ఞాపకార్థం అన్నదానం

అత్తిలి – ప్రభాత వార్త : తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి టిడిపి కార్యాలయం వద్ద అన్న కాంటీన్ 215 వ రోజు ఆల్తి అచ్చన్న, మహాలక్ష్మి దంపతుల పేరున కుమారుడు ఆల్తి రామకృష్ణ ప్రసాద్ పేదలకు అన్నదానం నిర్వహించారు. అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు, మాజీ ఎం.పి.పి కేతా సత్యనారాయణ , టిడిపి కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ,పట్టణ టిడిపి అధ్యక్షుడు పూతినిడి శ్రీనివాస్,మండల బిసి సెల్ అధ్యక్షుడు వర్రి శ్రీను,బలుసు వెంకటేశ్వరరావు, కందుల చైతన్య, మన్యం దానయ్య,బోడపాటి నరేంద్ర, చిట్టాల పార్వతి,బోడపాటి సూర్యచంద్రరావు, కాసా వీరభద్రుడు,గునా రాము తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూరు లో కందుకూరి జయంతి

తణుకు – ప్రభాత వార్త : సంఘసంస్కర్త వీరేశలింగం జీవితం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ళ చిన వీరభద్రరావు కొనియాడారు. వేల్పూరు గ్రామంలో కందుకూరి వీరేశలింగం 175వ జయంతి వేడుకను ప్రజాసంఘాలు భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం, బాలల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. వీరభద్రరావు మాట్లాడుతూ వీరేశలింగం పంతులు సమాజంలో జరుగుతున్న దురాగాతాలపై తన భావాలను వ్యక్తం చేస్తూ బాలికల విద్య కోసం వితంతువులకు పునర్వివాహం కోసం చేసిన కృషి చరిత్రలో నిలిచిపోయిన మహనీయుడు అని అన్నారు. 40 మంది వితంతువులకు వివాహాలు జరిపించిన గొప్ప సంస్కర్త అని ఆయన పేర్కొన్నారు.

## చీటీ డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

కొయ్యలగూడెం, ఏప్రిల్–16, ప్రభాతవార్త: చీటీ డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కొయ్యలగూడెం పోలీసులు ఆదివారం తెలిపారు. వివరాలు ప్రకారం మండలంలో డిప్పకాయలపాడు గ్రామానికి చెందిన కడిమి సురేష్ 2020 సంవత్సరం నుండి ఫిర్యాది అయిన దుగ్గిరాల సురేష్ మరియు మరి కొంతమంది నుండి సురేష్ చీటిలు కట్టిస్తూ సమయానికి డబ్బు ఇవ్వకుండా ఇల్లు అమ్మి ఇస్తాను గంగ బోయిన వెంకట దుర్గాప్రసాద్ కు చెందిన ఎక్సంట్ కారును ఈనెల 10వ తేదీన అతని అమ్మాయికి బాగోలేదని చెప్పి కట్టిన చీటీ డబ్బులు కూడా ఇవ్వకుండా కారునుతీసుకెళ్లిపోయినట్లు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

